సాక్షి
వికారాబాద్

మంగళవారం । 18 । ఫిబ్రవరి । 2025



జాతర ఏర్పాట్ల పరిశీలన

పోలేపల్లి రేణుకా ఎల్లమ్మ తల్లి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో సోమవారం కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఏర్పాట్లను పరిశీలించారు. 8లో▸



అనుమతి తప్పనిసరి

ఇంటి నిర్మాణాలు చేపడుతున్న వారు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని ఎంపీఓ యాదయ్య సూచించారు. 8లో▸



పెరిగిన పాట్లు..

వ్యవసాయ యాంత్రీకరణ పథకాలను గత ప్రభుత్వం పక్కన పెట్టగా.. ప్రస్తుత సర్కారు సైతం పట్టించుకోవడం లేదు. 9లో▸

న్యూస్‌రీల్

ప్రజావాణికి 98 ఫిర్యాదులు



ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

అనంతగిరి: ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా మొత్తం 98 దరఖాస్తులు వచ్చాయి. వచ్చిన ప్రతీ దరఖాస్తును పరిశీలించాలని, తమ పరిధిలో ఉంటే వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సుధీర్, ఆర్‌డీఓ వాసుచంద్ర, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల సమస్యలను పరిష్కరించాలి

టెలికాం డీజీఎం ప్లానింగ్ అధికారులకు చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి వినతి



హైదరాబాద్ టెలికాం డీజీఎంకు వినతిపత్రం అందజేస్తున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

బంట్వారం: వికారాబాద్ నియోజకవర్గంలో నెలకొన్న బీఎస్‌ఎన్‌ఎల్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని చేవేళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన హైదరాబాద్ టెలికాం డీజీఎం ప్లానింగ్ అధికారులను కలిసి కోట్‌పల్లి, వికారాబాద్ మండలాలకు సంబంధించిన బీఎస్‌ఎన్‌ఎల్ వినియోగదారుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వికారాబాద్ నియోజకవర్గంలోని మోత్కుపల్లి, మైలార్ దేవరాంపల్లి, పీలారం, ధర్మపురం, కంకణాలపల్లి, నర్సాపూర్, బార్వాద్, కరీంపూర్, జిన్నారం, బీరోల్ తదితర గ్రామాల్లో బీఎస్‌ఎన్‌ఎల్ నెట్‌వర్క్ సమస్యతో వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులకు వివరించారు. సమస్యను సత్వరమే పరిష్కరించి వినియోగదారులకు బీఎస్‌ఎన్‌ఎల్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ విషయంపై అధికారులు సానుకూలంగా స్పందించారు.

యాలాల ఎంఈఓ బాధ్యతల స్వీకరణ

యాలాల: నూతన మండల విద్యాధికారిగా జుంటుపల్లి జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం రమేశ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా ఎంపీడీఓ పుష్పలీలకు తాఖీదులు అందజేసిన ఆయన ఎమ్మార్సీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా విద్యాభివృద్ధికి తగు చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ యాదయ్య, తహసీల్దార్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశంలో నూతన ఎంఈఓ రమేశ్, యాలాల కాంప్లెక్స్ హెచ్‌ఎం సిద్ధరామేశ్వర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మీకాంతరావు, జిల్లా బాధ్యులు నరహరిరెడ్డి చంద్రశేఖర్, జనార్దన్‌రెడ్డి, హన్మప్ప, భారతి, శ్రీశైలం, నరేశ్, గోపాల్, శశిధర్, సతీదేవి, శాంతి ఉన్నారు.

నేటి నుంచి ల్యాడర్ సర్వే



అధికారులు వేసిన మార్కింగ్

కొడంగల్ రూరల్: సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ పరిధికి సంబంధించి అధికారులు మార్కింగ్ వేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. మున్సిపల్‌కు సంబంధించి నక్ష ఏర్పాటు చేసేందుకు ల్యాడర్ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం నుంచి చేపట్టనున్న సర్వేలో మున్సిపల్‌కు సంబంధించి పూర్తి వివరాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. భారతదేశంలో 152 పట్టణ సంస్థలు(యూఎల్‌బీ) పైలెట్ టౌన్ సర్వే ప్రోగ్రాంకు ఎంపికయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో పది పట్టణ స్థానిక సంస్థలు ఎంపిక కాగా ఇందులో కొడంగల్ ఒకటి అని చెప్పారు. అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి ప్రతీ అంగుళం భూమిని జియో కార్డినేట్స్ సాయంతో సర్వే చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్వే ఆఫ్ ఇండియా, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బదిలీలకు కదలని ఖాకీలు



- అవినీతి ఆరోపణల నేపథ్యంలో ట్రాన్స్‌ఫర్స్
- ఉత్తర్వులు వచ్చినా సబ్ డివిజన్ పరిధిలోనే విధులు
- మరోవైపు వరుస చోరీలు
- పది రోజులు గడిచినా నిందితులను పట్టుకోని వైనం
- తాండూరు సబ్ డివిజన్ పోలీసు అధికారులపై సర్వత్రా విమర్శలు



తాండూరు: తాండూరు సబ్ డివిజన్ పరిధిలో మూడు నెలలుగా నేరాల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. వరుస దొంగతనాలు, తగాదాలతో శాంతిభద్రతలు లోపించాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల పట్టణంలో వరుస దొంగతనాలు జరిగి పదిరోజులు గడిచినా ఒక్క కేసును ఛేదించకపోవడం ఆరోపణలకు బలం చేకూరుస్తున్నాయి. ఈ చోరీల్లో అరకోటికి పైగా విలువైన బంగారు ఆభరణాలు, నగదు అపహరణకు గురైంది. మరోవైపు తాండూరు సబ్ డివిజన్ పరిధిలో ఇద్దరు సీఐలు, ఇద్దరు ఎస్‌ఐలపై అవినీతి ఆరోపణలు రావడంతో ఐజీ బదిలీ ఉత్తర్వులు జారీచేశారు. వీరిలో ఒక సీఐ మినహాయిస్తే మిగిలిన ముగ్గురు తాండూరు సబ్ డివిజన్ పరిధిలోనే విధులు నిర్వహించడం విమర్శలకు తావిస్తోంది.

ఆరోపణలు ఎదుర్కొంటున్న వారంతా ఇక్కడే..

తాండూరు పోలీసు సబ్ డివిజన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు సీఐలు, ఇద్దరు ఎస్సైలు ఇసుక అక్రమ రవాణా కట్టడి, రేషన్ బియ్యం అక్రమ రవాణాల అరికట్టకపోవడం.. వీటి వెనుక పోలీసు అధికారుల ప్రత్యక్ష, పరోక్ష సహకారం ఉందని ఆరోపణలు రావడంతో ఉన్నతాధికారులు విచారణ జరిపారు. గతేడాది అక్టోబర్ 3న ఐజీ వి.సత్యనారాయణ వారిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా తాండూరు రూరల్ సీఐ అశోక్‌కు స్థానచలనం కల్పించగా.. టౌన్ సీఐ సంతోశ్ మాత్రం ఇక్కడే విధులు నిర్వహిస్తున్నారు. యాలాల ఠాణాలో విధులు నిర్వహిస్తున్న శంకర్‌ను బషీరాబాద్ పీఎస్‌కు, పెద్దేముల్ ఎస్‌ఐ గిరిని యాలాల పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. తాండూరు పట్టణ ఠాణాలో రెండు నెలల క్రితం విధుల్లో చేరిన ఎస్‌ఐ భరత్ రెడ్డి నెలరోజులకే ఎస్‌హెచ్‌ఓ కోసం దుద్యాల పీఎస్‌కు బదిలీ చేయించుకున్నారనే ఆరోపణలున్నాయి. గతంలో బషీరాబాద్ ఎస్‌ఐగా పనిచేస్తున్న రమేశ్‌పై వచ్చిన ఆరోపణల మేరకు ఆయన్ను ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేశారు. ప్రస్తుతం తాండూరు టౌన్ ఎస్‌ఐగా బాధ్యతలు అప్పగించారు. దీంతో సబ్ డివిజన్ పరిధిలో నలుగురు ఎస్సైలు వివాదాలను ఎదుర్కొంటున్నవారే ఉన్నారనే చర్చలు వినిపిస్తున్నాయి.

సరిపడా లేని సిబ్బంది

తాండూరు సబ్ డివిజన్ పరిధిలో తాండూరు పట్టణం, తాండూరు రూరల్ సర్కిలున్నాయి. పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఒక సీఐ ఉండగా రూరల్ పరిధిలోని కరన్‌కోట్ పోలీస్ స్టేషన్‌లో మరో సీఐ విధులు నిర్వహిస్తున్నారు. రూరల్ సర్కిల్ పరిధిలో పెద్దేముల్, యాలాల, బషీరాబాద్, కరన్‌కోట్ పోలీస్ స్టేషన్‌లకు ఎస్‌హెచ్‌ఓలుగా ఎస్‌ఐలు కొనసాగుతున్నారు. ప్రతీ పోలీస్ స్టేషన్‌కు రెండు చొప్పున ఎస్‌ఐ పోస్టులుండగా ఒక్కరు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. పోలీసు కానిస్టేబుల్స్ పోస్టులు సైతం ఖాళీగానే ఉన్నాయి.

నిద్దరోతున్న నిఘా నేత్రం

తాండూరు టౌన్ పీఎస్ పరిధిలో శాంతి భద్రత పరిరక్షణకు ఏడాదిన్నర క్రితం ప్రభుత్వం సీడీపీ నిధుల నుంచి రూ.25 లక్షలు మంజూరు చేసి సీసీ కెమెరాలు, సాంకేతిక పరికరాలను ఏర్పాటు చేయించింది. వీటి నిర్వహణ విషయంలో పోలీసు అధికారులు అలసత్వం ప్రదర్శించారనే విమర్శలున్నాయి. మూడేళ్ల క్రితం ఇక్కడ విధులు నిర్వహించిన పోలీసులు అధికారులు మేము సైతం, నేను సైతం ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించారు. పట్టణంలోని ప్రధాన వీధుల్లోనూ ఏర్పాటు చేయించారు. కానీ చోరీకి పాల్పడిన దొంగలు చిక్కక పోవడంతో అసలు నిఘానేత్రాలు పనిచేస్తున్నాయా లేదా అనే అనుమానాలకు తావిస్తోంది.

కేసు ఛేదనకు ఆరు బృందాలు



తాండూరు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా జరిగిన చోరీ కేసుల ఛేదనకు విచారణ చేస్తున్నాం. సాయిపూర్ ఆంజనేయ స్వామి ఆలయం వెనుక ఉన్న ఇంట్లో జరిగిన చోరీలో 40 తులాల బంగారు ఆభరణాలు అపహరించారు. వారం రోజులుగా సీసీ పుటేజీలు తనిఖీ చేస్తున్నాం. దొంగలు కెమెరాలకు చిక్కకుండా జాగ్రత్తపడ్డారు. స్థానికులే దొంగతనం చేసి ఉంటారనే కోణంలో 12 మంది పోలీసులతో ఆరు టీంలు ఏర్పాటు చేసి కేసు విచారిస్తున్నాం.

– సంతోశ్, సీఐ, తాండూరు పట్టణం

అక్రమ రవాణాపై ప్రత్యేక చర్యలు



తాండూరు సబ్ డివిజన్ పరిధిలో ఇసుక, రేషన్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. తాండూరు సబ్ డివిజన్ పరిధిలో అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాం. అనుమతులు లేకుండా ఎవరైనా ఇసుక రవాణా చేసినట్లు తెలిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. వరుస దొంగతనాలపై విచారణ కొనసాగుతోంది. త్వరలోనే చోరీ కేసులను ఛేదిస్తాం

– బాలకృష్ణారెడ్డి, డీఎస్పీ, తాండూరు

నకిలీ పత్తి విత్తనాల పట్టివేత

సుమారు రూ.10 లక్షల విలువ

- పెద్దేముల్‌లో అరెస్టు చేసిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన ఎస్పీ నారాయణరెడ్డి



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ నారాయణరెడ్డి

అనంతగిరి: గుట్టుగా నకిలీ పత్తి విత్తనాలను విక్రయించే వ్యక్తిని పోలీసులు చాకచక్యంగా అరెస్టు చేశారని జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు. సుమారు రూ.10లక్షల విలువైన విత్తనాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఈ మేరకు సోమవారం ఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పక్కా సమాచారంతో పెద్దేముల్‌లో ఆదివారం టాస్క్‌ఫోర్స్, పోలీసులు తనిఖీలు చేస్తుండగా అంబేద్కర్ చౌరస్తా వద్ద ఓ వ్యక్తి నాలుగు ప్లాస్టిక్ సంచులతో అనుమానాస్పదంగా తిరుగుతున్నాడు. వెంటనే అతడిని అడ్డుకొని సంచులను పరిశీలించగా వాటిలో ఎలాంటి లేబుల్స్, ల్యాబ్, బ్యాచ్ నంబర్ లేకుండా పత్తి విత్తనాల ప్యాకెట్లు ఉన్నాయి. వీటిని మండల వ్యవసాయాధికారి పవన్‌ప్రీతం పరిశీలించి నకిలీవని నిర్ధారించారు.

కర్ణాటక నుంచి సరఫరా

సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా.. ఏపీలోని బాపట్ల జిల్లా మర్టూరు మండలం, కోనంకి గ్రామానికి చెందిన ఉప్పలపాటి వసంత్‌రావుగా గుర్తించారు. ఆయన 15 ఏళ్లుగా కర్ణాటక రాష్ట్రం గుర్మిట్‌కల్ తాలుకాకు చెందిన గాజుర్‌కోట్ గ్రామంలో నివాసం ఉంటున్నాడు. అక్కడి నుంచి నకిలీ విత్తనాలను తెచ్చి అమ్మడానికి పెద్దేముల్ వచ్చారని తెలిపారు.మొత్తం నాలుగు సంచులలో సుమారు రూ.2.70 లక్షల విలువ కలిగిన 150 కిలోల నకిలీ విత్తనాలు పట్టుకున్నారు. అనంతరం తాను నివాసం ఉంటున్న ప్రాంతానికి వెళ్లి తనిఖీలు చేయగా అక్కడ సుమారు రూ.7.20లక్షల విలువైన 4 క్వింటాళ్లు స్వాధీనం చేసుకున్నారు. సదరు వ్యక్తిపై పెద్దేముల్ పీఎస్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా కరణ్‌కోట సీఐ నగేష్, పెద్దేముల్ ఎస్‌ఐ శ్రీధర్‌రెడ్డి, టాస్క్‌ఫోర్స్ ఎస్‌ఐ ప్రశాంత్‌వర్ధన్, ఇతర సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

నందిగామ: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థులకు చిన్నవయస్సులోనే పర్యావరణ స్పృహను పరిచయం చేయాలని కామన్‌వెల్త్ నేషన్స్ సెక్రటరీ జనరల్ పాట్రిసియా స్కాట్లాండ్ అన్నారు. మండల పరిధిలోని కన్హా శాంతి వనంలో హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సస్టెనబిలిటీ ఇన్ క్లాస్ రూమ్' కార్యక్రమం సోమ వారం రెండో రోజు కొనసాగింది.

రైతుల ఖాతాల్లోకి భరోసా



- 1.70 లక్షల మంది అకౌంట్లలో నగదు జమ
- మార్చి చివరి నాటికి పూర్తి

అర్హుల వివరాలు

నియోజకవర్గం	రైతులు	జమ చేయాల్సిన నిధులు
కొడంగల్	56,417	రూ.72 కోట్లు
పరిగి	68,697	రూ.80 కోట్లు
తాండూరు	54,428	రూ.79 కోట్లు
వికారాబాద్	79,520	రూ.95 కోట్లు
చేవెళ్ల(నవాబుపేట)	16,451	రూ.16 కోట్లు

జమ చేసిన వివరాలు

నియోజకవర్గం	రైతులు	డీబీటీ సక్సెస్
కొడంగల్	33,965	రూ.28 కోట్లు
పరిగి	44,071	రూ.33 కోట్లు
తాండూరు	30,936	రూ.26 కోట్లు
వికారాబాద్	50,421	రూ.39 కోట్లు
చేవెళ్ల(నవాబుపేట)	10,990	రూ.77 కోట్లు

బషీరాబాద్: యాసంగి పంటకు 'రైతు భరోసా'నిధులను సర్కారు కర్షకుల ఖాతాల్లో జమ చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వానాకాలం పంటకు రైతు భరోసా అందలేదు. ఈ ఏడాది జనవరి 26న ప్రభుత్వం నూతనంగా నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిన విషయం విదితమే. తొలుత మండలానికి ఒక పైలెట్ గ్రామానికే 'భరోసా'అందింది. వారం రోజులుగా ఎకరం రైతు మొదలుకొని మూడు ఎకరాల వరకు భరోసా సాయం ఖాతాల్లో జమ అవుతున్నాయి. జిల్లాలో 2,75,513 రైతులకు చెందిన 1,14,492 ఎకరాల సాగు భూమికిగాను రూ.344,66,23,099 పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో జమచేయనున్నట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. 1,70,383 రైతులకు రూ.136,48,29,701 నిధులు డీబీటీ(డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్) విజయవతం అయిందని అధికారులు వివరించారు. మార్చి చివరి నాటికి అర్హులైన అన్నదాతల అన్ని ఖాతాల్లో భరోసా నిధులు జమ చేస్తామని ప్రభుత్వం చెబుతోంది.

ఎండలు 'మండే'న్!

- ఉదయం పది గంటలకే భానుడి భగభగలు
- పడిపోతున్న భూగర్భ జలాలు
- 13 మండలాల్లో ఎల్లో అలర్ట్ జారీ చేసిన జిల్లా వాతావరణ శాఖ



బషీరాబాద్: ఇంక శివ రాత్రి రాలేదు.. మార్చి మొదలే కాలేదు.. కానీ సూర్యుడి వేడిమి సుర్రుమంటోంది. ఫిబ్రవరి రెండో వారంలోనే రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవడం ఆందోళన కలిగిస్తున్నాయి. వారం రోజులుగా ఉదయం 10గంటల నుంచే భానుడు భగ్గుమంటున్నాడు. సోమవారం మర్పల్లి మండల కేంద్రంలో 37.9 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదయింది. కనిష్టంగా దుద్యాలలో 23 డిగ్రీలు రికార్డయింది. జిల్లాలోని మర్పల్లి, బంట్వారం, మోమిన్‌పేట, ధారూరు, పూడూరు, వికారాబాద్, యాలాల, కోట్‌పల్లి, పెద్దేముల్, తాండూరు, దౌల్తాబాద్, నవాబ్‌పేట, బషీరాబాద్ మండలాల్లో 40 డిగ్రీల లోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 13 మండలాల్లోని 18 ప్రాంతాల్లో జిల్లా వాతావణ శాఖ అధికారి అశోక్ ఎల్లో అలర్ట్ జారీ చేశారు. చిన్నారులు, వృద్ధులు మధ్యాహ్నం రోడ్లమీదకు రావద్దని సూచిస్తున్నారు. ఎండల తీవ్రతకు జనం శీతల పానియాలకు ఎగబడుతున్నారు. మరోవైపు ఎండల తీవ్రతతో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. చెరువులు, కుంటల్లో నీటి నిల్వలు తగ్గుతున్నాయి. బోరుబావుల్లో ఐదు ఫీట్ల వరకు భూగర్భ జలాలు దిగిపోయాయి.

సోమవారం నమోదైన ఉష్ణోగ్రతలు

ప్రాంతం	గరిష్టం (డిగ్రీల్లో)	కనిష్టం (డిగ్రీల్లో)
మర్పల్లి	37.9	26.5
బంట్వారం	37.6	27.1
మోమిన్‌పేట	37.4	27.9
ధారూరు	36.8	27.6
పూడూరు	36.6	29.3
వికారాబాద్	36.4	24.0
యాలాల	35.8	24.4
కోట్‌పల్లి	35.8	23.5
పెద్దేముల్	35.6	24.8
తాండూరు	35.5	24.4
దౌల్తాబాద్	35.3	26.5
నవాబుపేట	35.2	25.7
బషీరాబాద్	35.1	21.2

అర్హులందరికీ సంక్షేమం

- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి
- చెంచుపల్లిలో ఇందిరమ్మ ఇంటికి భూమిపూజ

పూడూరు: అర్హులందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుందని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మండల పరిధిలో అంగడి చిట్టెంపల్లి, పూడూరు, మిర్జాపూర్, ఎన్కేపల్లి, చెంచుపల్లి, పెద్ద ఉమ్మెంతాల్ గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. రూ.3.20 కోట్లతో నిర్మించిన గోదాములను ప్రారంభించారు. అనంతరం పూడూరు మండల కేంద్రంలో ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో రైతులకు స్ప్రింక్లర్లను పంపిణీ చేశారు. పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన ఎన్కేపల్లి అనుబంధం గ్రామంలో చెంచుపల్లిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ సత్తయ్య, కాంగ్రెస్ పూడూరు మండల అధ్యక్షుడు సురేందర్, పీఏసీఎస్ చైర్మన్ సతీశ్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు ఆనందం, వెంకటేశ్వర్ రెడ్డి శ్రీనివాస్ గుప్తా, శ్రీనివాస్ రెడ్డి, పెంటయ్య, శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్, అజీమ్ పటేల్, షకీల్, అబ్రహం, పూడూర్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ వీరయ్య గౌడ్, డైరెక్టర్లు శ్రీశైలం గౌడ్, చెన్నయ్య గౌడ్, రాములు నాయక్, సురేష్, నరసమ్మ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు



చెంచుపల్లిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే టీఆర్ఆర్

తెలంగాణకు పున్నమి చంద్రుడు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు సోమవారం వికారాబాద్‌లో పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్, బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్‌పటేల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మొక్కలు నాటారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని ధన్నారం వద్ద యజ్ఞ పాఠశాలలో విద్యార్థులతో కలిసి భారీ కేక్ కట్‌చేశారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చీకటిలో ఉన్న తెలంగాణకు పున్నమి చంద్రుడు ఆత్మగల్ల కేసీఆర్ అన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు. – అనంతగిరి



చిన్నారులతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఆనంద్, శుభప్రద్ తదితరులు

సంత్ సేవాలాల్ సేవలకు సలాం

కలెక్టర్ ప్రతీక్ జైన్



సేవాలాల్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్ తదితరులు

అనంతగిరి: బంజారాలను చైతన్యం చేయడంలో సంత్ సేవాలాల్ చేసిన సేవలు మరువలేనివని కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహరాజ్ జయంత్యుత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీక్‌జైన్ సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. సేవాలాల్ బోధనలు పాటిస్తూ సమాజ సేవకకు తోడ్పాటునందించాలన్నారు. జంతు బలి నిషేధాన్ని ప్రచారం చేసిన గొప్ప అహింసావాది అని కొనియాడాదరు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ట్రెయినీ కలెక్టర్ ఉమా హారతి, డీఎండబ్ల్యూఓ కమలాకర్ రెడ్డి, డీఆర్డీఓ శ్రీనివాస్, లీడ్ బ్యాంక్ మేనేజర్ యాదగిరి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు వాహనాల వేలం

ఎక్సైజ్ ఎస్‌హెచ్‌ఓ సహదేవుడు

మోమిన్‌పేట: మండల కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో ఉన్న వాహనాలను మంగళ వారం వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ ఎస్‌హెచ్‌ఓ సహదేవుడు ఓ ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనే వ్యక్తులకు ప్రభుత్వ నిబంధనలు వర్తి స్తాయన్నారు. ఆసక్తి గలవారు ఉదయం 10–30 నిమిషాలకు కార్యాలయానికి రావా లని సూచించారు. ఈ వాహనాలు నిషేధిత వస్తువుల నేరాలకు సంబంధించి సీజ్ చేసిన విగా ఆయన తెలిపారు. మరింత సమాచారం కోసం 8712658752ను సంప్రదించాలన్నారు.

పన్నుల వసూలుపై ఫోకస్



ఫంక్షన్ హాల్ యజమాని నుంచి చెక్కు తీసుకుంటున్న మున్సిపల్ కమిషనర్

తాండూరు టౌన్: ఆస్తి పన్ను వసూళ్లపై మున్సి పల్ అధికారులు ఫోకస్ పెట్టారు. వందశాతం పన్ను చెల్లించని, మొండి బకాయిదారుల పని పడుతున్నారు. సోమవారం ఐదేళ్లుగా పన్ను చెల్లించని సన్‌సార్ రెస్టారెంట్‌తో పాటు మెట్రో ఫంక్షన్ హాల్‌లపై దాడులు నిర్వహించారు. రూ.11 లక్షలు బకాయి ఉన్న సన్‌సార్ రెస్టారెం ట్ యజమాని ఒక రోజు గడువు కోరాడు. మెట్రో ఫంక్షన్ హాల్ యజమాని బకాయి ఉన్న రూ.12,97,594 లో, రూ.6.5 లక్షలు చెక్కు రూపంలో రూ.1,97,320లను నగదు రూపం లో చెల్లించాడు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ విక్రమ్‌సింహా రెడ్డి మాట్లాడుతూ.. నిత్యం మొండి బకాయిదారుల వద్దకు వెళ్లి ఆస్తి పన్ను వసూలు చేస్తున్నామన్నారు. అలాగే వ్యాపారస్తులు, ప్రజలు పన్ను చెల్లించి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

ఇసుక తరలిస్తున్న టిప్పర్ సీజ్

డ్రైవర్‌పై కేసు



పోలీసులు సీజ్ చేసిన టిప్పర్

దోమ: ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ఓ లారీని పోలీస్‌లు సీజ్ చేశారు. ఈ ఘటన బొంరాస్‌పేట మండలం బొట్లబోని తండాలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ ఆనంద్‌కుమార్ తెలిపిన ప్రకారం.. తండాకు చెందిన రమావత్ దేశ్యానాయక్ తండ్రి హీర్యా నాయక్(44) తనకున్న టిప్పర్‌తో ఇసుక వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఆయన ఆదివారం రాత్రి బుద్లాపూర్ మీదుగా ఇసుక తీసుకెళ్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. వెంటనే పోలీసులు లారీని పట్టుకుని అనుమతి పత్రాలు, వాహన పేపర్లను పరిశీలించగా ఏవీ లేవని సమాధానం వచ్చింది. దీంతో పోలీసులు టిప్పర్‌ను సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు సోమవారం పోలీసులు దేశ్యానాయక్‌పై కేసు నమోదు చేసి వాహనాన్ని తహసీల్దార్‌కు అప్ప గించామని ఎస్‌ఐ చెప్పారు.

విద్యుదాఘాతంతో బాలుడి మృతి

సుభాష్ నగర్: కరెంటు తీగను కట్ చేస్తుంగా విద్యుదాఘాతానికి గురై ఓ బాలుడు మృతి చెందిన సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కైసర్ నగర్ చెం దిన మహమ్మద్ అలీమ్ ఖాన్ కుమారుడు ఎజాజ్ హలీమ్ ఖాన్ (13) కరెంట్ పని చేసే వాడు. సోమవారం సాయంత్రం అత ను నిర్మా ణంలో ఉన్న ఓ భవనంలో కరెంట్ తీగను కట్ చేస్తుండగా సమీపంలో ఉన్న విద్యుత్ తీగలు తగిలి విద్యుదాఘాతంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సెక్యూరిటీగార్డు ఆత్మహత్యాయత్నం

- వేతనాలు పెండింగ్‌లో పెడుతున్న వినాయక ఏజెన్సీపై చర్యలకు డిమాండ్
- సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన



చికిత్స పొందుతున్న సెక్యూరిటీ గార్డు నర్సింలు



ఆసుపత్రి ఎదుట ఆందోళన చేస్తున్న సీఐటీయూ కార్మికులు

తాండూరు టౌన్: పురుగు మందు తాగి ఓ సెక్యూ రిటీ గార్డు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటన సోమవారం తాండూరు పట్టణంలో చోటుచే సుకుంది. పట్టణానికి చెందిన నర్సింలు 20 ఏళ్లుగా స్థానిక జిల్లా ప్రభుత్వాస్పత్రిలో వినాయక ఏజెన్సీ ద్వారా ఔట్ సోర్సింగ్ విధానంలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. ఏజెన్సీ నిర్వాహకులు నెల నెల జీతాలు సరిగా చెల్లించక కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో ఆయన ఆదివారం పెండిగ్‌లో పెట్టిన జీతంతో పాటు పీఎ ఫ్‌ను వెంటనే జమచేయాలని ఏజెన్సీ నిర్వా హకుడిని కోరగా అతడు నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చాడు. దీంతో మనస్తాపానికి గురైన నర్సింఉలు పురుగు మందుతాగాడు. గమనించిన స్థానికులు యాన్ను హుటాహుటిన తాండూరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి మెరుగ్గా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. కాగా కుటుంబ సభ్యులు ఏజెన్సీ నిర్వాహకుడిపై చర్య లకు డిమాండ్ చేస్తున్నారు.

పెండింగ్ పీఎఫ్, ఈఎస్‌ఐ జమచేయండి

ఔట్ సోర్సింగ్ విధానంలో జిల్లా ఆస్పత్రిలో పనిచే స్తున్న సెక్యూరిటీ గార్డులు, పేషెంట్ కేర్ స్వీపర్ లకు జీతాలు సరిగా ఇవ్వకుండా, పీఎఫ్ జమచే యకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వినాయక ఏజెన్సీ తీరుకు వ్యతిరేకంగా సీఐటీయూ ఆధ్వర్యం లో జిల్లా ఆసుపత్రి ఎదుట కార్మికులు ఆందోళన చేపట్టారు. పెండింగ్‌లో పెట్టిన పీఎఫ్, ఈఎస్‌ఐని వెంటనే కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని సం ఘం జిల్లా ఉపాధ్యక్షుడు కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. వారికి రూ.26 వేల కనీస వేతనం చెల్లిం చాలన్నారు. కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్న వినాయక ఏజెన్సీ నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలన్నారు.

జాతర ఏర్పాట్ల పరిశీలన

- పనులు వేగవంతగా పూర్తి చేయాలి
- కలెక్టర్ ప్రతీక్‌జైన్

బొంరాస్‌పేట: మినీ మేడారం జాతరగా పేరుగాం చి పోలేపల్లి రేణుకా ఎల్లమ్మ తల్లి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో సోమవారం కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఏర్పా ట్లను పరిశీలించారు. భక్తులకు చేయాల్సిన ఏర్పా ట్లపై ఆలయ కమిటీ చైర్మన్ జయరాములు, కమిటీ సభ్యులతో చర్చించారు. తాగునీరు, స్నానపు గదులు, మరుదొడ్ల ఏర్పాటు, విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

సీఎం రాకకు సిద్ధం

ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన సిడే కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పలువురు మంత్రులు రానున్న నేపథ్యంలో హెలీపాడ్, వాహనాల పార్కిం గ్‌కు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. పనులను వేగ వంతం చేయాలని కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట తాం డూరు సబ్–కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, డీఎల్‌పీఓ శంకర్‌నాయక్, డీఎస్పీ శ్రీనివాస్, కడా అధికారి వెం కట్‌రెడ్డి, ఆలయకమిటీ సభ్యులు వెంకటయ్యగౌడ్, రాములు, యాదయ్య ఉన్నారు.



జాతర ప్రాంగణంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, అధికారులు

ఇంటి నిర్మాణాలకు అనుమతి తప్పనిసరి

ఎంపీఓ యాదయ్య



ఇంటి నిర్మాణ అనుమతి పత్రాలను పరిశీలిస్తున్న ఎంపీఓ యాదయ్య

యాలాల: పంచాయతీల్లో ఇంటి నిర్మాణాలు చేప డుతున్న వారు తప్పనిసరిగా అనుమతులు తీసుకో వాలని ఎంపీఓ గాలి యాదయ్య సూచించారు. సోమవారం ఆయన మండల పరిధిలోని తిమ్మాయి పల్లిలో ఇంటి నిర్మాణదారులు వద్ద అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయమై పరిశీలించారు. ఈ సందర్భంగా ఒకరు ఎలాంటి అనుమతి లేకుండా ఇళ్ల నిర్మాణం చేస్తున్నట్లు గుర్తించారు. మరొకరు ప్రభుత్వ భూమిలో నిర్మాణం చేస్తున్నట్లు గుర్తించి పనులను నిలిపివేయించారు. ఈ సందర్భంగా ఎం పీఓ మాట్లాడుతూ.. ఇళ్ల నిర్మాణాల విషయంలో స్థానిక పంచాయతీ అధికారులు ఎప్పటికప్పుడు అనుమతి అంశాలను పరిశీలించాలని సూచిం చారు. అనుమతి లేకుండా ఇళ్ల నిర్మాణం చేపడితే విద్యుత్, నల్లా కనెక్షన్‌ల తదితర సమస్యలు ఎదు రయ్యే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

అంబేడ్కర్ విగ్రహం తొలగింపు

- అభివృద్ధి పనుల్లో భాగంగా నేతల నిర్ణయం
- ఎంపీడీఓ కార్యాలయానికి తరలింపు
- పనులు పూర్తయ్యాక అక్కడే ఏర్పాటు చేస్తామని వెల్లడి



ఎంపీడీఓ కార్యాలయంలో భద్రపరిచిన విగ్రహం వద్ద అంబేడ్కర్ సంఘాల నాయకులు

కొడంగల్ రూరల్: పట్టణంలోని అంబేడ్కర్ చౌర స్తాలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో భాగంగా సోమవారం అంబేడ్కర్ విగ్రహాన్ని తొలగించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు విగ్ర హాన్ని ఎంపీడీఓ కార్యాలయంలో భద్రపర్చినట్లు అంబేడ్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్య క్షుడు యూ.రమేష్‌బాబు, పట్టణ అధ్యక్షుడు కె.చం ద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ నేషనల్ కోఆర్డినేటర్ ఎం .కృష్ణంరాజు తెలిపారు. పనులు ముగిశాక విగ్ర హాన్ని అక్కడే ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో యువజన కాంగ్రెస్ కొడంగల్ నియోజ కవర్గ ఉపాధ్యక్షుడు కృష్ణంరాజు, ప్రధాన కార్యదర్శి రమేష్, కార్యదర్శి రాము, వెంకటేశం, జి.జగన్‌మో హన్, డీవీఎంసీ మెంబర్ దస్తప్ప, జి.రాములు తది తరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి

కుల్కచర్ల: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ చౌడాపూర్ మండల అధ్యక్షుడు ఎల్పటి అశో క్‌కుమార్ అన్నారు. సోమవారం చౌడాపూర్ మం డలం లింగంపల్లి గ్రామపంచాయతీలో రూ.5ల క్షల ఉపాధిహామీ నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ హయాంలో ప్రతి గ్రామం ఆదర్శవంతంగా మారుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు నర సింహనాయక్, నాయకులు వెంకటయ్య, శ్రీశైలం ముదిరాజ్, మోతీలాల్, రాములు, యాదయ్య, నర్సింలు, గాంగ్యానాయక్, లింగం తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న నాయకులు

పీఏసీఎస్ పదవీకాలం పొడిగింపుపై హర్షం



పీఏసీఎస్ చైర్మన్ మొగులయ్యను సన్మానిస్తున్న సహకార బ్యాంకు సిబ్బంది

కుల్కచర్ల: రైతాంగానికి సేవ చేసేందుకు సహకార సంఘాలను ఆరు నెలలు పొడిగించడం సంతోషక రమని డీసీసీబీ డైరెక్టర్, కుల్కచర్ల పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య అన్నారు. సోమవారం మం డల కేంద్రంలోని సహకార సంఘ కార్యాలయంలో ది హైదరాబాద్ బ్యాంక్, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఆయన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మొగులయ్య మాట్లాడుతూ... కుల్కచర్ల పాలక వర్గం పొడిగించడానికి కృషిచేసిన నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రైతుల అభ్యున్నతే లక్ష్యం గా తాము ముందుకుసాగుతామని చెప్పారు. కార్య క్రమంలో పీఏసీఎస్ సీఈఓ బక్కారెడ్డి, దిహైదరా బాద్ బ్యాంక్ మేనేజర్ ఆంజనేయులు, డైరెక్టర్లు కొండయ్య, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

'స్థానిక' ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించండి

భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్



మట్లాడుతున్న రాజేశ్

పరిగి: స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని భారత భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణ కేంద్రంలో వికలాంగుల సాధారణ సమా వేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాజస్థాన్ తదితర రాష్ట్రాల్లో దివ్యాంగులకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పిస్తున్నా రన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగు లకు రిజర్వేషన్ కల్పించకుంటే పరిగి నుంచే ప్రభుత్వ పతనం ప్రారంభమవుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కల్లో దివ్యాంగులకు ఇచ్చిన హామీలను నెరవే ర్చాలని డిమాండ్ చేశారు. దివ్యాంగుల పెన్షన్ రూ.6వేలకు పెంచడంతో పాటు ఆర్టీసీలో వందశాతం ఉచిత ప్రయాణం కల్పించాలని కోరారు. దివ్యాంగులకు అట్రాసిటీ అమలు చేస్తామన్న కాంగ్రెస్ ఇప్పటి వరకు అమలు చేయడం లేదని విమర్శించారు. దివ్యాంగు లను విస్మరించిన ఏ ప్రభుత్వం నిలబడినట్టు చరిత్రలో లేదన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ లక్ష్మయ్య, ఆయా మండలాల అధ్యక్షులు చం ద్రయ్య, చుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసులో వ్యక్తి అరెస్ట్, రిమాండ్

కద్లాల్: పార్కింగ్ చేసిన ఆటోను అపహరిం చిన కేసులో ఓ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని, రిమాండ్‌కు తరలించారు. సీఐ శివ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. కందు కూర్ మండలం నేదునూర్ గ్రామానికి చెం దిన సదానందంగౌడ్, రామచంద్రయ్య ఇరువురు ఆటోలో ఈ నెల 9న మండల కేం ద్రంలోని అగస్త్య ఆస్పత్రికి వైద్యం కోసం వచ్చారు. ఆస్పత్రి ఎదుట ఆటోను పార్కింగ్ చేసి, వైద్యం చేయించుకుని వచ్చేసరికి ఆటో కనిపించలేదు. వెంటనే డ్రైవర్ సదానందం గౌడ్.. పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకున్నారు. నిందితులను పట్టు కునేందుకు ప్రత్యేక టీంను ఏర్పాటు చేశారు. క్రైమ్ టీం సిబ్బంది రాజశేఖర్, రాంకోటీలు సోమవారం మండల కేంద్రంలోని తలకొండ పల్లి క్రాస్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీ చేప ట్టారు. ఈ క్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా లిం గాల మండలం కోమటికుంటకు చెందిన నాగేషు అనుమానస్పదంగా వ్యవహరించ డంతో అదుపులోకి తీసుకుని విచారించగా.. నేరం ఒప్పుకున్నాడు. అనంతరం అతన్ని అరెస్టు చేసి, ఆటోను స్వాధీనం చేసుకు న్నారు. నిందితుడు నాగేషును రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరిచి, జైలుకు తర లించారు.

పార్టీల మధ్య ఫ్లెక్సీల వివాదం!

బడంగ్‌పేట్: బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి ఫ్లెక్సీల తొలగింపు వివా దాస్పందంగా మారింది. ఇదెలా జరిగిందం టూ బీఆర్‌ఎస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫ్లెక్సీల విషయంలో అధికార పార్టీ నేతలు కావాలనే రాజకీయం చేస్తు న్నారని ఆరోపించారు. అధికారులు సైతం కాంగ్రెస్ వారికే మద్దతు తెలుపుతున్నారని విమర్శించారు. కేసీఆర్ జన్మదినాన్ని పురస్క రించుకుని ఆ పార్టీ శ్రేణులు.. రోడ్లకు ఇరువై పులా కటౌట్లు, బ్యానర్లు, ఫెక్సీలు ఏర్పాటు చేయగా.. ఆదివారం రాత్రికిరాత్రే వాటిని మున్సిపల్ సిబ్బంది తొలగించారు. దీంతో గులాబీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేస్తూ.. సోమవారం కమి షనర్ సరస్వతికి ఫిర్యాదు చేశారు. అనం తరం పలువురు మాట్లాడుతూ.. బ్యానర్లు తొలగించిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పార్టీల కతీ తంగా విధులు నిర్వహించాలని కమిషనర్‌కు సూచించారు.

కొలువుదీరిన కొత్త టీచర్లు

యాలాలకు నలుగురు 2008 డీఎస్సీ ఉపాధ్యాయులు

యాలాల: మండలానికి నలుగురు 2008 డీఎస్సీ టీచర్లు కొత్తగా వచ్చారు. మండలంలోని జక్కేపల్లి పాఠశాలకు సుమిత్రా, రాఘవపూర్‌కు మాధవి, కమాల్‌పూర్ నీరజ, అడాల్‌పూర్‌కు రాణిలను కేటా యిస్తూ విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. కొత్తగా మండలంలో జాయిన్ అయిన ఉపాధ్యాయులకు పీఆర్‌టీయూ తరఫున ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయూ జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌చారి మాట్లాడుతూ.. 2008 డీఎస్సీ నుంచి ఎన్నో పోరాటాలు చేసిన అభ్యర్థులకు న్యాయం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు మొగులయ్య, మురహరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

కుల్కచర్లలో..

కుల్కచర్ల: రాష్ట్ర ప్రభుత్వం 2008 డీఎస్సీ ఉపా ధ్యాయులకు పోస్టింగ్ ఇవ్వగా సోమవారం కుల్క చర్ల మండలంలో ఆరుగురు, చౌడాపూర్‌లో నలు గురు విధుల్లో చేరారు. జిల్లా అధికారుల ఆదేశాను సారంగా నూతనంగా వచ్చిన 2008 డీఎస్సీ ఉద్యో గులను జాయిన్ చేసుకున్నామని ఎంఈఓ అబీబ్ అహ్మద్ తెలిపారు.

ఉద్దాండపూర్ పాఠశాలకు కేటాయింపు

తాండూరు రూరల్: మండల పరిధిలోని కోటబాసు పల్లి గ్రామానికి చెందిన గోపాల్ 2008 డీఎస్సీ పోస్టుల్లో భాగంగా ఉద్దాండపూర్ యూపీఎస్ పాఠ శాలలో పోస్టింగ్ ఇచ్చారు. ఎంఈఓ సోమవారం గోపాల్‌కు నియామకపత్రం అందజేశారు. ఉద్యోగం వచ్చేంత వరకు ఆయన ఓ ప్రైవేట్ పాఠశాల నడుపుతూ విద్యాబోధన చేశారు. ఈ మేరకు పీఆర్‌టీయూ నాయకులు అభినందనలు తెలిపారు.



తాండూరు రూరల్: ఆర్డర్ కాపీ తీసుకుంటున్న గోపాల్



యాలాల: విధుల్లో చేరిన ఉపాధ్యాయులు

బషీరాబాద్‌కు 19 మంది

బషీరాబాద్: 2008 డీఎస్సీ కింద నియమితులైన కాంట్రాక్ట్ టీచర్లు బషీరాబాద్ మండలానికి 19 మం దిని కేటాయించారు. వీరిలో సోమవారం 9 మంది టీచర్లు విధుల్లో చేరారు. అంతకుముందు మండల విద్యాధికారి దూస రాములును కలిసి నియామక పత్రాలు అందుకున్నారు. పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రవికాంత్, ప్రధాన కార్యదర్శి రవీందర్, జిల్లా బాధ్యులు నర్సి ములు గౌడ్, నాగరాజు, భీమప్ప, కొత్త టీచర్లు పాల్గొన్నారు.

అమ్మాయిలు అన్ని రంగాల్లో రాణించాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న మహిళా సాధికారత సిబ్బంది, విద్యార్థినులు

మహిళా సాధికారత బృందం సభ్యురాలు వరలక్ష్మి

కొడంగల్ రూరల్: అమ్మాయిలు అన్ని రంగాల్లో రాణించాలని మహిళా సాధికారత బృందం సభ్యు రాలు వరలక్ష్మి సూచించారు. సోమవారం బేటీ బచావో బేటీ పడావో పదేళ్ల వేడుకలో భాగంగా పట్టణ శివారులోని కేజీబీవీ వసతి గృహ ఆవర ణలో కబడ్డీ, ఖోఖో పోటీలు నిర్వహించారు. ఇం దులో నియోజకవర్గంలోని అన్ని కేజీబీవీ విద్యార్థి నులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అమ్మాయిలు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. లక్ష్యం దిశగా చదువుతూ ఉన్నత స్థానాలకు చేరుకునేలా ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. అనంతరం నిర్వహించిన కబడ్డీలో బొంరాస్‌పేట కేజీబీవీ, ఖోఖోలో కొడంగల్ కేజీబీవీ విద్యార్థినులు మొదటి స్థానంలో నిలిచారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్‌ఓ స్రవంతి, నియోజకవర్గంలోని ఎస్‌ఓలు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణం.. నిరుపయోగం

దౌల్తాబాద్: క్రీడలను ప్రోత్సహించి ప్రతిభ ఉన్న యువతకు అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసింది. ఉపాధి హామీ కింద ఈ ప్రాజెక్టులను చేపట్టారు. ఒక ఎకరం స్థలంలో ప్లే గ్రౌండ్ ఏర్పాటు చేసి అందులో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, లాంగ్‌జంప్ కోర్టు లతో పాటు వ్యాయామ పరికరాలు ఉండేలా ఆదేశాలు జారీ చేశారు. వీటితో పాటు చుట్టూ ఫెన్సింగ్ మాదిరిగా కానుగ, వెదురు, తంగెడు మొదలగు మొక్కలు పెంచాలని నిర్ణయిం చారు. కానీ అధికారుల నిర్లక్ష్యంతో అవి ఎక్కడా కార్యరూపం దాల్చడంలేదు. ప్రస్తుతం గ్రామా ల్లో అవి రైతులకు పంట నూర్పిళ్ల తదితర పను లకు ఉపయోగపడుతున్నాయి. దీంతో గ్రామీణ ప్రాంతంలో ఉన్న క్రీడాకారులు ఆందోళన వ్యక్త ం చేస్తున్నారు. ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని గ్రామీణ యువ త కోరుతోంది. మండల పరిధిలోని సీటూరులో క్రీడాప్రాంగణం నిరుపయోగంగా మారింది.



ఉద్యాన పంటలు సాగు చేయాలి

పూడూరు: రైతులు ఉద్యాన పంటలను సాగు చేసి అధిక దిగుబడి సాధించాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎం ఏ సత్తార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని దేవనోనిగూడెం, సోమన్గుర్తి గ్రామాల్లోని ఉద్యాన పంట లను పరిశీలించారు. రైతులు వెంకటయ్య, అనంతయ్య తదితర రైతుల వ్యవసాయ క్షేత్రంలోని మామిడి, బం తి, మిర్చి, కాలిఫ్లవర్ పంటలను తనిఖీ చేశారు. తీసుకో వాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన మెలకువలు వివరిం చారు. మామిడిలో కొమ్మ కత్తిరింపులు, ఎరువుల యాజమాన్యం, కూరగాయల్లో చీడ పీడల నిర్వహణ, కలుపు నివారణ పద్ధతుల గురించి రైతులతో చర్చిం చారు. ఉద్యాన శాఖలో గల రాయితీలు, ఆయిల్ పామ్ సాగు, పట్టు పురుగుల పెంపకానికి ఇస్తున్న ప్రోత్సా హకాలను వివరించారు. కార్యక్రమంలో అధికారులు కమల, వైజయంతి, కల్యాణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



పంటలను పరిశీలిస్తున్న అధికారులు